భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# మాజీ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత




**భారత్ సమాచార్, కర్నూలు జిల్లా**: ఇటీవల జరిగిన మండలాల పునర్ వ్యవస్థీకరణలో పెద్దతుంబళం గ్రామానికి మండల హోదా దక్కకపోవడంపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు గ్రామ ప్రతినిధులు ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డిని కలిసి, పెద్దతుంబళాన్ని తక్షణమే మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

భౌగోళిక అనుకూలత, గణనీయమైన జనాభా, రవాణా సౌకర్యాలు, అలాగే 10 కి.మీ. పరిధిలో 15 గ్రామాలకు పెద్దతుంబళం సహజ కేంద్రంగా ఉండటం వంటి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ మండల జాబితాలో చేర్చకపోవడం అన్యాయమని గ్రామస్థులు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ నిర్ణయం ప్రాంత అభివృద్ధికి ఆటంకమని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

© 2025 Bharath Samachar